TGTEL/26/A0372

మన మహాతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 97 మంగళవారం, మే 05, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

దేశ జనాభాలో ఏకంగా 78% బీజేపీకి జై కొట్టారు

న్యూఢిల్లీ : ఇన్నాళ్లు కొరుకుడుపడని పశ్చిమ బెంగాల్ గడ్డపై కాషాయ జెండా ఎగిరింది. 15 సంవత్సరాల తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మంగళం పాడారు బెంగాలీ ఓటర్లు. కమల వికాసం చోటు చేసుకుందక్కడ. భారీ మెజారిటీతో బీజేపీ విజయదుందుభి మోగించింది. 294 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ తిరుగులేని ఆధిక్యతను సాధించింది. 201 స్థానాలను కైవసం చేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ మూడంకెలను కూడా అందుకోలేకపోయింది. 86 స్థానాలకే పరిమితమైంది.ఈ విజయంతో దేశ ముఖచిత్రం సమూలంగా మారిపోయింది. పశ్చిమ బెంగాల్ తో పాటు అస్సాం, దక్షిణాదిన ఉన్న కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అధికారాన్ని నిలబెట్టుకోవడంతో దేశ మ్యాప్ కాషాయమయం అయింది. దేశంలో మొత్తం 29 రాష్ట్రాలు ఉండగా.. 20 చోట్ల

కాషాయ జెండా ఎగిరిందంటే బీజేపీ ప్రభంజనం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఉత్తరాన మూడు, దక్షిణాన నాలుగు, ఈశాన్యంలో ఒకటి, తూర్పున ఒక రాష్ట్రం మినహా మిగిలినవన్నీ కూడా బీజేపీకి లభించాయి.జమ్మూ కాశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మిజోరాం, జార్ఖండ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు మినహా మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో బీజేపీ పాగా వేసింది. ఇది- దేశ మొత్తం భూభాగంలో 72 శాతం. అలాగే దేశ జనాభాలో 78 శాతం. అంటే వంద కోట్ల మందికి పైగా ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపారు. అలాగే దేశ మొత్తం విస్తీర్ణంలో ముప్పావు భాగానికి పైగా బీజేపీకి హస్తగతమైంది. దీనిపై ఇండియాటుడే ఓ మ్యాప్ ను ప్రచురించింది.2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటయ్యే నాటికి ఎనిమిది రాష్ట్రాల్లో మాత్రమే బీజేపీ అధికారంలో ఉంది. అవి.. హర్యానా, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, జార్ఖండ్, గోవా, నాగాలాండ్. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేశాక.. వీటి సంఖ్య భారీగా పెరిగింది. 20కి చేరింది.

'కేరళలో కాంగ్రెస్ చారిత్రాత్మక విజయం..

నేను ఎప్పటికీ మరవలేను'.. సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ట్వీట్

కేరళ :కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ కూటమి అభ్యర్థులు 104 స్థానాల్లో ముందంజలో ఉన్నారు. అధికార ఎల్డీఎఫ్ 34 స్థానాల్లో మాత్రమే లీడ్‌లో ఉంది. కేరళలో కాంగ్రెస్ కూటమి సాధించిన చారిత్రాత్మక విజయంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ అఖండ విజయం పట్ల కూటమి నాయకులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ శ్రేణులకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా అభినందనలు తెలిపారు.కేరళలో ఈ అద్భుత విజయం సాధించడానికి మార్గనిర్దేశం చేసిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, దీపా దాస్ మున్షీలకు రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వారి సమర్థవంతమైన నాయకత్వం వల్లే ఈ చారిత్రాత్మక గెలుపు సాధ్యమైందని ఆయన కొనియాడారు. కేరళలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ద్వారా దేశవ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొందని పేర్కొన్నారు.కేరళలో సీఎం రేవంత్ రెడ్డి స్టార్ క్యాంపెయినర్‌గా పలు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా.. తన ప్రచార పర్యటనను గుర్తు చేసుకుంటూ రేవంత్ రెడ్డి కేరళ ప్రజలపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. 'నేను కేరళలో ప్రచారం చేస్తున్న సమయంలో అక్కడి ప్రజలు నాపై చూపిన ప్రేమ, ఆప్యాయతలను ఎప్పటికీ మరువలేను. యూడీఎఫ్ మద్దతుదారులకు, కేరళ ప్రజలకు తెలంగాణ పేర్కొన్నారు.

దేశం మొత్తం బీజేపీ వైపు చూస్తోంది

: బండి సంజయ్

కరీంనగర్, మే 4 : పశ్చిమబెంగాల్‌లో ఎన్నో అరాచకాలు జరిగాయని.. బంగ్లా చొరబాటు దారులకు దారులు మూసుకుపోయాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశం అంతా బీజేపీని కోరుకుంటోందని ఉద్ఘాటించారు. ఈరోజు (సోమవారం) కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కలలు కంటున్నారని అన్నారు. సీఎం ఎక్కడికి వెళ్తే.. అక్కడ కాంగ్రెస్‌కు ఓటమినేనని ఎద్దేవా చేశారు. కేరళంలో ప్రభుత్వంపై వ్యతిరేకత ఉండటంతోనే.. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు కొంత అనుకూలంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ రావాలని ప్రజలు కోరుకున్నారని అన్నారు.

బీజేపీకి అసలు ప్రచారకర్త రాహుల్ గాంధీనేనని బండి సంజయ్ సెటైర్లు గుప్పించారు.

రేవంత్ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తాం

: కేటీఆర్

సంగారెడ్డి, మే 04: కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుని చచ్చే వరకు వేధిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. శనగ పంట వచ్చి.. నెల రోజులైనా ఇప్పటి వరకు ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా ఇప్పటి వరకు సరిగా ఇవ్వలేదన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వంలోని నేతలు పచ్చి మోసం చేశారని విమర్శించారు.సీఎం కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతు బంధు వేశారని కేటీఆర్ గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు చేయవద్దని ఈ ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు. రాష్ట్రంలో ఏ పంట కూడా సరిగ్గా కొనుగోలు చేయడం లేదంటూ ప్రభుత్వ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. 95

లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉండగా.. కేవలం 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఇప్పటికి ప్రారంభించ లేదన్నారు. ధాన్యం దళారుల పాలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కేటీఆర్ కుండ బద్దలు కొట్టారు.

సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరోపించారు. అందుకే ఈ ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని వివరించారు. సీఎం, మంత్రులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడైనా సందర్శించారా..? అని ఈ సందర్భంగా రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎంకి భూముల కొనుగోళ్లు, రియల్ ఎస్టేట్‌పై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడదెబ్బ, పిడుగులు, గుండెపోటు తదితర కారణాలతో రైతులు చనిపోతుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.

మంత్రి దామోదర రాజనర్సింహ రాసిన లేఖతో రైతులపై ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో తెలుస్తోందన్నారు కేటీఆర్. రాబోయే వారం రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతులకు ధైర్యం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అవసరం అయితే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడతామన్నారు. ధాన్యం కొనుగోలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఆ క్రమంలో ఈ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ప్రకటించారు.

కాంగ్రెస్ ఖతం!

హస్తం పార్టీ హాహాకారాలు

న్యూఢిల్లీ : భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి 2026 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఒక చేదు జ్ఞాపకంగా మిగిలిపోయాయి. అస్సాం నుంచి తమిళనాడు వరకు, బెంగాల్ నుంచి కేరళ వరకు విస్తరించిన ఈ ఎన్నికల సంగ్రామంలో హస్తం పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. ఒకప్పుడు దేశాన్ని ఏలిన పార్టీ, ఇప్పుడు ప్రాంతీయ పార్టీల నీడలోనో లేదా ఉనికి చాటుకోలేని దీనావస్థలోనో కొట్టుమిట్టాడు తోంది.కాంగ్రెస్ ఆశలన్నీ కేరళపైనే ఉండగా, అక్కడ 30 స్థానాల్లో విజయం, మరో 30 చోట్ల

ఆధిక్యం దక్కడం మాత్రమే ఆ పార్టీకి కొంత ఉపశమనాన్ని ఇచ్చింది. కానీ, జాతీయ స్థాయిలో పార్టీని నిలబెట్టేంత ప్రభంజనం అక్కడ కూడా కనిపించలేదు. కేరళలో పినరయి విజయన్ ప్రభావాన్ని తగ్గించడంలో సక్సెస్ అయినా, ఆ విజయం కేవలం ఆ ఒక్క రాష్ట్రానికే పరిమితం కావడం పార్టీ శ్రేణుల్లో ఆందోళన నింపుతోంది.అస్సాంలో హిమంత బిస్వా శర్మ కోటను బద్దలు కొడతామని భావించిన కాంగ్రెస్‌కు ఓటర్లు గట్టి షాక్ ఇచ్చారు. మాజీ సీఎం తరుణ్ గొగోయ్ వారసుడిగా, పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న గౌరవ్ గొగోయ్.. స్వయంగా జోర్హాట్ నుంచి 23 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. ప్రియాంకా గాంధీ స్వయంగా ప్రచారం నిర్వహించినా, టిక్కెట్ల పంపిణీ పర్యవేక్షించినా బీజేపీ జోరును అడ్డుకోలేకపోయారు. గత ఎన్నికలతో పోలిస్తే పార్టీ బలం కేవలం 20 స్థానాలకే పరిమితమవ్వడం అస్సాంలో కాంగ్రెస్ పతనాన్ని కళ్ళకు కడుతోంది.పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ పరిస్థితి మరీ ఘోరం. 294 స్థానాలకు గాను కేవలం 2 స్థానాల్లో మాత్రమే ఆధిక్యం సాధించి, 3.25 శాతం ఓట్ల వాటాతో నామమాత్రపు పార్టీగా మిగిలిపోయింది. దీదీ వర్సెస్ మోదీ పోరులో కాంగ్రెస్ ప్రాభవం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది.

తన పార్టీని విజయ్ పార్టీతో పోల్చుకుంటున్న కవిత

హైదరాబాద్, మే 4:తమిళనాడు ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మా రా యి. ఆమె వ్యాఖ్యలు తెలంగాణ రాజకీ యా లపైనా, దక్షిణాది రాజకీయ దిశపైనా ప్రభావం చూపేలా ఉన్నాయి. కవిత తమిళనాడులో కొత్త పార్టీ టీవీకే విజయం సాధించటం పట్ల తనదైన శైలిలో స్పందించారు. విజయ్ పార్టీని తన పార్టీతో పోల్చుకున్నారు. కొత్త పార్టీల అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తమిళనాడు ఫలితాలపై కవిత ఆసక్తికర వ్యాఖ్యలుతాజాగా జరిగిన తమిళనాడు రాజకీయ పరిణామాలపై స్పందించిన కవిత, ప్రజల తీర్పు ఎప్పుడూ మార్పునే కోరుకుంటుందని వ్యాఖ్యానించారు. కొత్త రాజకీయ శక్తులకు ప్రజలు అవకాశం ఇవ్వడం ప్రజాస్వామ్యానికి మంచిదని ఆమె అభిప్రాయపడ్డారు.తమిళనాడులో వచ్చిన ఫలితాలు సంప్రదాయ పార్టీలకు ఒక హెచ్చరికగా చూడాలన్నారు. ప్రజలతో నేరుగా కనెక్ట్ అయ్యే నాయకత్వం ఉంటేనే విజయం సాధ్యమని సూచించారు.ప్రజల తీర్పు వెనుక కారణాలు ఇవేకవిత ప్రకారం, తమిళనాడు ఫలితాలు కేవలం ఒక రాష్ట్రానికి మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న రాజకీయ పార్టీలకు మెసేజ్ ఇస్తున్నాయన్నారు కవిత. ప్రజలు రాజకీయ నాయకుల పనితీరును చూస్తున్నారన్నారు.

హర్మూజ్ జలసంధిపై ట్రంప్ మాస్టర్ ప్లాన్..

అమెరికా : పశ్చిమాసియాలో కొనసా గుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం ప్రకటి ంచారు. హర్మూజ్ జలసంధిలో చిక్కుకుపోయిన విదేశీ నౌకలను సురక్షితంగా చేర్చడానికి 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'ను ప్రారంభి స్తున్నట్లు ఆయన ట్రూత్‌సోషల్‌లో తెలిపారు.యుద్ధంలో భాగం కాని అనేక దేశాల నౌకలు జలసంధిలో చిక్కుకుపోవడంతో, తమ సాయాన్ని కోరిన ఆయా దేశాలకు అమెరికా బలగాలు మార్గనిర్దేశం చేయనున్నాయి. సిబ్బంది ఆహార, నిత్యావసరాల కొరతతో ఇబ్బందులెదుర్కొంటున్నందున.. ఈ మానవతా ప్రక్రియ సోమవారం ఉదయం (పశ్చిమాసియా కాలమానం ప్రకారం) మొదలవుతుందని తెలుస్తోంది.ఈ చర్యను పూర్తిగా మానవతా కోణంలో చేపడు తున్నామని స్పష్టం చేశారు. అయితే ఈ ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలిగించినా తగిన విధంగా ప్రతిస్పందిస్తామని,

అవసరమైతే బలప్రయోగానికి కూడా వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.

ఫలితాలపై చంద్రబాబు వ్యూహాత్మక ట్వీట్..!

అమరావతి, మే 4:తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, పుదుచ్చేరి, అస్సాంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఇవాళ వెలువడ్డాయి. ఇందులో తమిళనాడులో విజయ్ పార్టీ టీవీకే, కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్, బెంగాల్, పుదుచ్చేరి, అస్సాంలో బీజేపీ విజయం సాధిస్తున్నాయి. ఈ ఫలితాలపై ఏపీ సీఎం చంద్రబాబు చాలా వ్యూహాత్మకంగా స్పందించారు. కేవలం తమ ఎన్డీయే కూటమి పార్టీల విజయాలపై ప్రధాని మోడీ, అమిత్ షాను అభినందిస్తూ ట్వీట్ పెట్టిన చంద్రబాబు, పొరుగున ఉన్న తమిళనాడలో తాను ప్రచారం చేసినా బీజేపీ కూటమి రెండో స్థానంలో నిలిచి విజయ్ పార్టీ గెలుస్తున్నా స్పందించలేదు.

బీజేపీ విజయాలపై స్పందిస్తూ చంద్రబాబు.. ఈరోజు ఎన్డీఏ సాధించిన విజయం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపైనా, వికసిత భారత్ కోసం ఆయనకున్న దార్శనికతపైనా ప్రజలకు ఉన్న నిరంతర, పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' స్ఫూర్తితో నడిచే ప్రజల ఆకాంక్షల సంగమంగా ఎన్డీఏను ఇది మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ ఫలితంతో వికసిత భారత్ దిశగా సాగే ప్రయాణం మరింత బలోపేతమైందన్నారు.అభివృద్ధి పట్ల ఎన్డీఏకున్న అచంచలమైన నిబద్ధతకు ప్రజల విశ్వాసం, మద్దతు స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. యువ భారతదేశం విశ్వసనీయతకు, అభివృద్ధికి, పౌరులతో నిజమైన అనుబంధానికి విలువ ఇస్తుందనే సందేశాన్ని ఇది అన్ని రాజకీయ పార్టీలకు కూడా అందిస్తోందన్నారు. ఈ చారిత్రాత్మక తీర్పుకు ప్రధాని మోడీకి అమిత్ షాకు, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కు, ఎన్డీఏ విజేతలందరికీ, అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలకు, ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

మక్తల్ లో ఘనంగా ఎంపీ డీకే అరుణమ్మ జన్మదిన వేడుకలు

మన మహాతి న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.భారతీయ జనతా పార్టీ అర్బన్ అధ్యక్షులు బాయికాటి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ జన్మదినం సందర్భంగా మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, పేదలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి ,అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా పశ్చిమ బెంగాల్, అస్సాం ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా మక్తల్ పట్టణంలోని వివేకనంద చౌరస్తాలో బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రసన్న బలరాం రెడ్డి కర్ని స్వామి దేవరింటి నరసింహారెడ్డి కల్లూరు నాగప్ప వెంకట్ రాములు కావలి వెంకటేష్ మల్లికార్జున్ సుకన్య శేఖర్ మక్తల్, మాగనూరు,కృష్ణ మండల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి జయానంద రెడ్డి నల్లె నరసప్ప మాధవర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు పీకే నరసింహ సత్యమ్మగారు, టప్ప కృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శులు నరేందర్, కురువలింగం మాజీ కౌన్సిలర్ రేణుక నరసింహ పట్టణ నాయకులు విద్యాసాగర్ బ్యాటరీ రాజుగారు, రంకుల ఆంజనేయులు చందాపూర్ రాము తిరుమలాపూర్ నాగరాజు ,నరసింహారెడ్డి ఆంజనేయులు శేఖర్ పాల్గొన్నారు

డాక్టర్ బండి కుమార్ కు దక్కిన అరుదైన గౌరవం

-నంది అవార్డు ప్రదానం చేసినమొగిలి ఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్

ఖమ్మం, మే 4 0
ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ కి నంది అవార్డు దక్కింది. హైదరాబాదులోని రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ లో మొగిలిఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్వహించిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో డాక్టర్ బండి కుమార్ కి నంది అవార్డును అందజేశారు. మాజీ కార్మిక శాఖ మంత్రి, ఎమ్మెల్యే, ప్రముఖ హాస్యనటుడు, డాక్టర్ పల్లి బాబు మోహన్, తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, యిమ్మడి సిల్వర్ గ్రూపు చైర్మన్ యిమ్మడి రమేష్, వంశీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు వంశీ రామరాజు, హైదరాబాదు బుక్ పెయిర్ అధ్యక్షులు డాక్టర్ కవి యాకూబ్, హైదరాబాద్ ఇండియన్ బ్యాంకు సీనియర్ మేనేజర్ కుంభం రమేష్, డిప్యూటీ డైరెక్టర్, అనువాద శాఖ, జి.ఏ.డి సెక్రటేరియట్ హైదరాబాద్ వెలుగు నాగార్జున, ప్రముఖ మిమిక్రీ కళాకారులు, దర్శకులు మల్లెం రమేష్, సంగీత సారధి, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు పుసులూరి శ్రీలత, నవ్వుల రాజు, ఉత్సవ కమిటీ కన్వీనర్ మొగిలి వెంకటేశ్వర్లు, ప్రముఖ భక్తిగీతాల గాయకులు నాగసాయి చేతుల మీదుగా ఆయనకు ఈ నంది అవార్డును ప్రధానం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ... తాను రాసిన వార్తలను గుర్తించి ఈ నంది అవార్డు ప్రదానం చేసినందుకు మొగిలిఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

గుర్తించిన సంస్థ

–మొగిలి ఎంటర్టైన్మెంట్స్

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 12 సంవత్సరాల నుండి వివిధ చానెళ్లు, పత్రికలకు అంకిత భావం నిస్వార్థంతో సేవలందించారు. సమాజ చైతన్యానికి, మానవతస్ఫూర్తికి జన శ్రేయస్సు కోసం సంచలనాత్మక కథనాలతో ఆయన తనవంతుగా కలిగించిన చైతన్యానికి, రగిలించిన స్ఫూర్తితో విశేషకృషి చేశాడన్నారు. సీనియర్ జర్నలిస్టుగా ఇంతకాలం తను చేసిన సేవలకు స్పందించి తమ సంస్థ ఈ సత్కారం చేసిందన్నారు. ఇది ఒక పాత్రికేయుడిగా ఆయనకు దక్కిన అరుదైన గౌరవమన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు తుళ్లూరి బ్రహ్మయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్, చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నేతలు కమతం రామకృష్ణ, కోప్పేర ఉపేందర్, రాష్ట్ర ముదిరాజ్ సేవా సంఘం చైర్మన్ కాశబోయిన అనంతరాములు, అధికారులు, జర్నలిస్ట్ మిత్రులు, ప్రజా సంఘాలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

భూమి తన పేర కాలేదని కలెక్టక్టర్ ఆఫీస్ ముందు రైతు ఆత్మహత్యాయత్నం.

మన మహాతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. దామరగిద్ద మండలానికి చెందిన క్యాతన్ పల్లి గ్రామనికి చెందిన నడిమింటి కనకప్ప (65) తన పేరుట కావలసిన 30 గుంటల భూమి తన అన్న పెద్ద కనకప్ప భార్య హనుమమ్మ కబ్జాలో ఉండడంతో రెండు సంవత్సరాల నుండి పలుమార్లు దామరగిద్ద తహసిల్దార్ నారాయణపేట కలెక్టరేట్ ఆఫీసులో ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని పురుగుల మందు తాగడానికి ప్రయత్నించగా ముందే సెక్యూరిటీ పురుగుమందును వెంటనే తీసుకోవడంతో ఆ రైతుకు ప్రమాదం తప్పింది ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ రైతును వెంటనే కలెక్టరేట్ సిబ్బంది హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి తరలించారు రైతుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.?

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం: సీఎం రేవంత్ రెడ్డి హామీ

- డంపింగ్ యార్డ్ పై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తాం: సీఎం
- జేఏసీ నాయకులతో సమావేశమైన ముఖ్యమంత్రి -
- మే 15లోపు పూర్తి నివేదిక కోరిన ప్రభుత్వం

మన మహాతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మే 4
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ జేఏసీ సభ్యులు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ నేతృత్వంలో ముఖ్యమంత్రి నివాసంలో కలిసి సమస్యను వివరించారు.వారి సమస్యలను విన్న ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ నెల 15వ తేదీలోపు పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అనంతరం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అలాగే భవిష్యత్తులో ఏర్పాటు చేయబోయే నూతన డంపింగ్ యార్డులపై కూడా అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను తీసుకోవాలని సూచించారు.విదేశాల్లో అమలవుతున్న శాస్త్రీయ చెత్త నిర్వహణ విధానాలను అధ్యయనం చేసేందుకు అవసరమైతే అఖిలపక్ష ప్రతినిధులు మరియు అధికారులతో కూడిన బృందాన్ని విదేశాలకు పంపించే విషయాన్ని కూడా పరిశీలిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇదే సందర్భంగా ఘట్‌కేసర్ రైల్వే వంతెన నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని వజ్రేష్ యాదవ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన సీఎం సంబంధిత అధికారులతో మాట్లాడి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మల్కాజిగిరి ఎంపీ ఈటేల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ముప్పు రామారావు, జేఏసీ ప్రతినిధులు శంకర్ నారాయణ, పద్మచారి, ఎనుగు సంజీవరెడ్డి, మారం సమ్మిరెడ్డి, గావిని స్వర్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు.

మన మహాతి న్యూస్ ప్రతినిధి.యాదాద్రి భువనగిరి జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం లో గత ఫిబ్రవరిలో జరిగిన 45వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల షూటింగ్ బాల్ పోటీలలో, , నారాయణపేట జిల్లా బాలికల జట్టు తరపున మక్తల్ క్రీడాకారీణులు మేదరి సమత (ఆజాద్ నగర్), మేఘన (ఎల్లమ్మ కుంట) రేవతి (బిజ్వార్)క్రీడల్లో ప్రతిభను, నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోచ్ బి.గోపాలం ఒక ప్రకటనలో తెలుపుతూ, వారు ఈ నెల 5 నుండి 10 వరకు మహబూబాబాద్ జిల్లా కురివి గ్రామంలో జరుగు కోచింగ్ క్యాంపులో పాల్గొనుటకు తరలి వెళ్లినట్లు ,అలాగే ఈ నెల 12 నుండి 14 వరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు జాతీయ స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో తెలంగాణ జట్టు తరుపున ఆడుతారని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ బి.గోపాలం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మన మక్తల్ నుండి ముగ్గురు అమ్మాయిలు జాతీయస్థాయి క్రీడలలో పాల్గొంటున్నందుకు వారిని అభినందిస్తూ, క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని బిగోపాలం తెలిపారు.

రైతు వారం లో వ్యవసాయ అవగాహన కార్యక్రమాలు

- సమగ్ర ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన
- సాయిల్ హెల్త్ కార్డులు, నానో యూరియా, సహజ వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు

మన మహాతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 4
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతాంగానికి ఉపయోగపడేలా మే 4 నుండి 9, 2026 వరకు "రైతు వారము" నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి కె. చంద్రకళ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని రైతు వేదికల స్థాయిలో వ్యవసాయానికి సంబంధించిన పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు.ఈ రోజు నిర్వహించిన కార్యక్రమాల్లో సాయిల్ శాంపిల్స్ సేకరణ, వాటి ప్రాముఖ్యతపై రైతులకు వివరించడంతో పాటు సాయిల్ శాంపిల్ కలెక్షన్ డెమోన్స్ట్రేషన్ నిర్వహించారు. అలాగే సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీ చేసి, వాటి ఆధారంగా ఎరువుల వినియోగం, సమగ్ర ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు.అదేవిధంగా నానో యూరియా వినియోగ ప్రోత్సాహం, సహజ వ్యవసాయం (నేచురల్ ఫార్మింగ్), వ్యవసాయ యాంత్రీకరణ (ఫార్మ్ మెకనైజేషన్), వినియోగదారులు కోరుకునే సన్న వరి రకాల సాగుపై రైతులకు సమగ్రంగా వివరించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి కె. చంద్రకళ తెలిపారు.

రైతు వారోత్సవాల్లో భూసార మరియు సాగు పద్ధతులపై అవగాహన

మన మహాతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'రైతు వారోత్సవాలు' నిర్వహించారు. ఈ సందర్భంగా మాజూ లత మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు చేయించుకుని నేల స్వభావానికి అనుగుణంగా సేంద్రియ ఎరువులు వినియోగించాలని సూచించారు. అలాగే సాగు ఖర్చులు తగ్గించుకునేందుకు సేంద్రియ వ్యవసాయం, నానో యూరియా వాడకం, నాణ్యమైన విత్తనాల ఎంపికపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూర్ణ, సటివారిగూడెం ఉప సర్పంచ్ , రైతులు రామకోటిరావు, రావు కిరణ్, తదితర రైతులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవం. పేదోడి కలను సాకారం చేస్తున్న రేవంతన్న సర్కార్

మన మహాతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాలతోమక్తల్ నియోజకవర్గం: నర్వ మండలంలోని కుమార్ లింగంపల్లి గ్రామంలో ,ఏ ఉమావతి నూతన ఇందిరమ్మ ఇంటి రిబ్బన్ కటింగ్ చేసిన గ్రామ సర్పంచ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్,ఎంపీ ఓ రాఘవేందర్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్,ఉప సర్పంచ్ కవిత, పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్,ఏ ఏం సి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,మండల నాయకులు,జగదభి రామ్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు,నాగన్నగారి షామిలి రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి, నాగన్న వివేకవర్ధన్ రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి బీసం రవి కుమార్, మండల్ నాయకులు బీసం రామకృష్ణ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,గ్రామ వార్డు మెంబర్లు, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గొల్ల శ్రీశైలం, మెకానిక్ రాజేష్, తిమ్మరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మరియు ప్రజాప్రతినిదులు, తదితరులు పాల్గొనడం జరిగింది

హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రతిష్ఠ మహోత్సవాలకు ఆహ్వాన పత్రికల అందజేత

- ప్రముఖులకు ఆహ్వాన పత్రికల అందజేత
- ప్రముఖులను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు
- వెంకలోనిగుట్టలో 6 నుంచి 9 వరకు ప్రతిష్ఠ మహోత్సవాలు

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మే 4

కీసర మండలం రాంపల్లిదాయరలోని వెంకలోనిగుట్టలో గల హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 6 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఆహ్వాన పత్రికలను ప్రముఖులకు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వాకిటి రామకృష్ణ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులను కలిసి మహోత్సవాలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఎంపీ డీకే అరుణమ్మకు జన్మదిన శుభాకాంక్షలు

- భాజపా సీనియర్ నాయకులు మహేష్ గౌడ్.

మన మహతి.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్.

నియోజకవర్గం.పాలమూరు పార్లమెంటు సభ్యురాలు,బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీడీకే అరుణమ్మకు భాజపా సీనియర్ నాయకులు బిజ్వార్ మహేష్ గౌడ్ సోమవారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చమందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నారాయణపేట పరిధిలో నెలకొన్న వివిధ రకాల సమస్యలతో పాటుగా అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగిందని మహేష్ గౌడ్ తెలిపారు.పౌరులు నిత్యం ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించడం జరిగిందని అందుకుగాను సానుకూలంగా స్పందించిన ఎంపీ డీకే అరుణ త్వరలోనే నియోజకవర్గాల వారీగా పర్యటించి ప్రజా సమస్యలను పరిశీలించడంతో పాటుగా వాటి పరిష్కారానికి గాను తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందంటూ హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.అనంతరం డీకే అరుణ ఢిల్లీకి బయలుదేరి వెళ్లినట్లు మహేష్ గౌడ్ తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్లు

- పజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఐడీఓసీలో నిర్వహించిన ప్రజావాణికి విశేష స్పందన.. 74 వినతులు స్వీకరణ

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 4

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐ డి ఓ సి)లో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ ఐ ఏ ఎస్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి పాల్గొని జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు.వివిధ శాఖలకు సంబంధించిన మొత్తం 74 దరఖాస్తులను అధికారులు నేరుగా ప్రజల నుండి స్వీకరించారు. ఇందులో భూ సమస్యలు, పెన్షన్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, స్థానిక మున్సిపల్ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా ఉన్నాయి.స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్లు ఆయా శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మరియు నేరుగా మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా నిబంధనల ప్రకారం అతి తక్కువ సమయంలో పరిష్కారం చూపాలని సూచించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసి వాటి పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏ.కొండూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నిరుత్సవంతో బాధితులు

మన మహతి ప్రతినిధిభ్రమరాంబ

ఏ.కొండూరు న్యూస్,మే 5

ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు మండలం,మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజా సమస్యలపై వచ్చిన ప్రజలు నిరుత్సవముతో వెనుతిరిగారు.

గతంలో మండల రెవెన్యూ కార్యాలయాల నుండి కలెక్టర్ ఆఫీస్ కు,కలెక్టర్ ఆఫీస్ నుంచి రెవెన్యూ డివిజన్ ఆఫీసుకు,ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులు పెట్టిన గాని నేటి కూడా సమస్యలు పరిష్కారం అవ్వట్లేదు అని ఈరోజు కలెక్టర్ వారు వస్తే కలెక్టర్ ఎదుటనే అధికారులను ప్రశ్నించి ఈ సమస్యలను పరిష్కరి స్తారేమో అని ఆశిస్తూ వచ్చినటువంటి బాధితులు కలెక్టర్ రాకపోవడంతో నిరుత్సవముతో విరిదిరిగిన కొందరు బాధితులు. మరికొందరు బాధ్యతల సమస్యలను ఎంఆర్ఓ కు రాస్తానని తెలిపిన జాయింట్ కలెక్టర్ ఆ సందర్భంలో బాధితులు ఎంఆర్ఓ దగ్గర అయిపోయింది ఆర్డిఓ దగ్గర అయిపోయింది మరల ఆర్డీవోకి ఏమి రాస్తారు ఎమ్మార్వో కి ఏమిరాస్తారు ఇప్పుడే అధికారుల్ని మీదటే పిలిపించి ఈ సమస్యను పరిష్కారం చేయమని కోరినటువంటి బాధ్యతలు. ఏం చెప్పాలో తెలియని పరిస్థితిలో జాయింట్ కలెక్టర్ పరిస్థితి. ఈ కూటమి ప్రభుత్వంలో కొంతమంది నాయకులు అవినీతి అక్రమాలు చేస్తూ ఉంటే అవినీతి అక్రమాలను ఖండించవలసినటువంటి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ వారే వస్తానని రాకుండా మాట తప్పడం ఏమిటి అని ప్రజలు ఆవేదంలో ఉన్నారు.ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన-జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలకియ.ధాన్యం కొనుగోలు విషయమై రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేసిన సిపిఎం,రైతు సంఘాలు.

రాంపల్లి చౌరస్తాలో బీజేపీ విజయోత్సవాలు ఘనంగా నిర్వహణ

- వెస్ట్ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి విజయాలపై సంబరాలు
- తెలంగాణలో కాషాయ జెండా ఎగరేయాలని కార్యకర్తలకు పిలుపు
- నాగారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం మే 4

నాగారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం రాంపల్లి చౌరస్తాలో వెస్ట్ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి దేశవ్యాప్తంగా ప్రజల ఆదరణ పెరుగుతోందని, తాజా ఎన్నికల ఫలితాలే దానికి నిదర్శనమని అన్నారు. ముఖ్యంగా వెస్ట్ బెంగాల్‌లో ప్రజలు భద్రత, చొరబాట్లు, శరణార్థుల సమస్యలపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని బీజేపీకి మద్దతు తెలిపారని పేర్కొన్నారు. మమతా బెనర్జీ పాలనపై విమర్శలు చేస్తూ రాష్ట్రాన్ని అస్థిర పరిస్థితులకు నెట్టివేసిందని ఆరోపించారు.అస్సాంలో అభివృద్ధి, పరిపాలనపై ప్రజల విశ్వాసంతో హిమంత బిశ్వ శర్మను మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించడం విశేషమన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో కూడా కాషాయ జెండా ఎగరేయాలని, అందుకోసం కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బొమ్మిడి బుచ్చిరెడ్డి మాజీ జెడ్పీటీసీ, మునిగంట సురేష్ జిల్లా ఉపాధ్యక్షులు, గణపురం శ్యామసుందర్ శర్మ జిల్లా ప్రధాన కార్యదర్శి, బుధవారం లక్ష్మి మాజీ ఎంపీటీసీ, తరుగోపుల బలరాం, రామారం బాలేష్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, కర్ర వెంకటేశ్వర్లు, వల్లల శ్రీనివాస్ గౌడ్, ఎలసాని నాగరాజ్ యాదవ్, రామారం గిరి గౌడ్, సురేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, మంచాల మహేందర్, జమ్మల మధు గౌడ్, సూర్యశేఖర్ రెడ్డి, మాధవరావు, జూపల్లి నరేష్, ముద్రగణం శ్రీనివాస్ యాదవ్, జ్యోతి పాండే, విజయ లక్ష్మి, శ్రీకాంత్ గౌడ్, వెంకట్ చారి, మధు గౌడ్ పాల్గొన్నారు.

విస్సన్నపేట బస్టాండ్ సెంటర్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్రాల్లో గెలుపు విజయోత్సవ సంబరాలు

మన మహతి ప్రతినిధిభ్రమరాంబ విస్సన్నపేట న్యూస్,మే.5

భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఆదేశాల మేరకు విస్సన్నపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గంగిశెట్టి మధు ఆధ్వర్యంలో పశ్చిమబెంగాల్ పుదుచ్చేరి అస్సాం రాష్ట్రాలలో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా విస్సన్నపేట బస్టాండ్ సెంటర్లో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా తిరువూరు నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు మాట్లాడుతూ 2014 – నుంచి మోడీ సారధ్యంలో భారతీయ జనతా పార్టీ అప్రతిహాత జైత్రయాత్ర మొదలైంది. 2029 – లో కూడా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోనే ప్రభుత్వం ఏర్పడుతుందని,దేశంలోని ప్రజలందరూ మోడీ నాయకత్వాన్ని సమర్థిస్తున్నారని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ నూతన ఉత్తేజంతో తెలుగు రాష్ట్రాల్లో కూడా బిజెపి అధికారంలోకి వచ్చేలా పనిచేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో తిరువూరు ఏఎంసి డైరెక్టర్ అబ్బినేని చంద్రశేఖర్,ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తోకల శంకర్,ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యురాలు తోకల సుమ,ఎస్సీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ మేడ కమలాకర్ కోకన్వీనర్ పులపాక బాబు,మైనారిటీ మోర్చా జిల్లా కార్యదర్శి తాజుద్దీన్,జిల్లా ఓబీసీ నాయకులు పిల్లి యలమందరావు,గంజినబోయిన వీరభద్రరావు,బిజెపి సీనియర్ నాయకులు యశోద సుందర రావు,బిజెపి మండల ఉపాధ్యక్షులు దుర్గ,ప్రధాన కార్యదర్శి గౌరీ శంకర్,పూర్వ మజ్దూర్ మోర్చా రిక్షా వర్కర్స్ యూనియన్ నాయకులు పిచ్చయ్య,శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు

తిరువూరు పట్టణంలో డ్రగ్స్ పంపిణీ చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు

మన మహతి ప్రతినిధిభ్రమరాంబ తిరువూరు న్యూస్,మే. 5 తిరువూరులో ఓల్డ్ ఎన్ఎస్పి క్వార్టర్స్ సమీపంలో డ్రగ్స్ పంపిణీ చేస్తున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వెల్లడించిన సీఐ గిరిబాబు వారి వద్ద నుండి సుమారు 2.కేజీల 600,గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపిన సీఐ డ్రగ్స్ రహిత సమాజం కోసం డ్రగ్స్ పై దండయాత్ర 2.శీ లో భాగంగా యువకులకు టెస్టులు చేయించి పాజిటివ్ ఉన్న వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్న సీఐ తిరువూరుకు చెందిన షేక్ మస్తాన్, ఏరమల దుర్గాప్రసాద్, నూజివీడుకి చెందిన బడుగు మాటి జితిన్ కుమార్,విసన్నపేటకు చెందిన ఇళ్ల గంగాధర్, ముత్తగూడెం కు చెందిన నూతనపాటి శ్రీను అనే నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించనున్నట్లు తెలిపిన సీఐ డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలు సేవించిన రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన సీఐ ఈ సమావేశంలో పాల్గొన్న ఎస్ఐ శాతకర్ణి,సిబ్బంది

గిరిజన అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకం: జిల్లా కలెక్టర్ దివాకర్ ఐఎఎస్

మన మహతి న్యూస్ ఖమ్మం

ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గిరిజన ఇంజనీరింగ్ శాఖ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ ఐఎఎస్ మాట్లాడుతూ గిరిజన అభివృద్ధిలో గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.

జిల్లాలో గిరిజనులు అధికంగా నివసించే ప్రాంతాల అభివృద్ధికి విద్య, వైద్యం, మంచినీటి సదుపాయాలతో పాటు గిరిజన విద్యాసంస్థల్లో చిన్నపాటి మరమ్మతులు, మౌలిక వసతుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్‌కు సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలను చిత్తశుద్ధితో, సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా నూతన జిల్లా కలెక్టర్ దివాకర్ ఐఎఎస్ కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ పూల బొకేతో అభినందనలు తెలిపారు

కీసరలో భారీ చోరీ..7 తులాల బంగారం నగదు మాయం

- తాళం వేసిన ఇంటిని టార్గెట్ చేసిన దొంగలు
- రూ.60 వేల నగదు, బంగారం అపహరణ
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన కీసర పోలీసులు

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర నాగారం మే 4

కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపల్లి శ్రీనివాస కాలనీలో భారీ చోరీ జరిగింది. కాలనీకి చెందిన రాజశేఖర్ కుటుంబం మూడు రోజుల క్రితం స్వగ్రామానికి వెళ్లగా, ఇదే అదనుగా భావించిన దుండగులు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించారు.సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు తిరిగి వచ్చేసరికి ఇంట్లోని బీరువా తెరిచి ఉండటాన్ని గమనించారు. బీరువాలో భద్రపరిచిన 7 తులాల బంగారం, రూ.60 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. దీంతో బాధితుడు వెంటనే డయల్–100కు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న కీసర పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేశారు. చోరీ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

ప్రజావాణి ఫిర్యాదులకూ విలువేది? అంకిరెడ్డిపల్లిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు!

- ప్రజావాణి ఫిర్యాదులకూ విలువేది? అంకిరెడ్డిపల్లిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు!
- కేఆర్కేడీఈడీ కాలేజీలో అనుమతులు లేని భారీ నిర్మాణాలు ఫిర్యాదులు చేసినా పట్టించుకోని జీహెచ్ఎంసీ అధికారులు
- ఉన్నతాధికారులైనా చర్యలు తీసుకుంటారా అని స్థానికుల ఎదురుచూపు

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర సర్కిల్, మే 4

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమానికి క్షేత్రస్థాయిలో విలువ లేకుండా పోతోంది. సామాన్య ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో మొరపెట్టుకున్నా, క్షేత్రస్థాయి అధికారులు మాత్రం మొద్దునిద్ర వీడటం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కీసర సర్కిల్ పరిధిలోని అంకిరెడ్డిపల్లిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.అనుమతులు లేవు.. ఆగేది లేదు!అంకిరెడ్డిపల్లి సర్వే నంబర్ 500 పరిధిలోని కె ఆర్ కె డీఈడీ కాలేజీ ఆవరణలో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ ఎత్తున నిర్మాణాలు సాగుతున్నాయి. నిబంధనల ప్రకారం పురపాలక శాఖ నుండి ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండానే రాత్రికి రాత్రే స్లాబులు వేస్తూ పనులు వేగవంతం చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం:ఈ అక్రమ నిర్మాణాల వ్యవహారంపై స్థానిక ప్రజలు ఇప్పటికే పలుమార్లు ఎం ఎం సి అధికారులకు ఫిర్యాదు చేశారు. నేరుగా ప్రభుత్వం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలోనూ వినతులు సమర్పించారు. అయినప్పటికీ, స్థానిక అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున 'మామూళ్ల' పంపిణీ జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "ప్రభుత్వం ప్రజావాణి అని కొత్త ఆశలు కల్పించింది. కానీ మేము ఇచ్చిన ఫిర్యాదులను అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. అనుమతులు లేని నిర్మాణాలు కళ్ల ముందే జరుగుతున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు?"స్థానిక నివాసి ఉన్నతాధికారులు దృష్టి సారించేనా?ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, ప్రజావాణి అర్జీలను సైతం లెక్కచేయకుండా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలను నిలిపివేయడంతో పాటు, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- రాష్ట్రవ్యాప్తంగా 14.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- రైతుల ఖాతాల్లో రూ.2001.96 కోట్లు జమ
- రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం: ఉత్తమ్ కుమార్ రెడ్డి



మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 4

హైదరాబాద్: రాష్ట్రంలో అకాల వర్షాలు సంభవిస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని విధాల చర్యలు తీసుకోవాలని సూచించారు.సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లాల ఇంచార్జ్ మంత్రులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులతో కలిసి మంత్రి అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రబీ సీజన్‌లో పెరిగిన ధాన్యం ఉత్పత్తికి అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు కోటి 84 లక్షల మంది రైతుల నుంచి 14.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.కొనుగోలు చేసిన ధాన్యానికి గాను రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.2001.96 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో భారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలివచ్చే అవకాశం ఉన్నందున కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా నల్లగొండ, నిజామాబాద్ జిల్లాల్లో అధికంగా ధాన్యం వస్తున్నందున ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలతో సూర్యాపేట, ఖమ్మం, మహబూ బాబాద్ జిల్లాల్లో సుమారు 299 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిపోయినట్లు సమాచారం అందిందన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.రాబోయే 3–4 రోజులు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేసిన హెచ్చరి కలను అధికారులు సీరియస్‌గా తీసుకోవాలని మంత్రి సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్‌లు ఏర్పాటు చేసి ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అకాల వర్షాల ప్రభావం రైతులపై పడకుండా ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.

బెంగాల్ లో బీజేపీ ప్రభంజనం

- బిజెపి రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్.రెడ్డి

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.

దీదీ అరాచక పాలనకు చరమగీతం పలికిన మోడీ – షా ద్వయం –నెక్స్ట్ టార్గెట్ తెలంగాణనే – బీజేపీ రాష్ట్ర నాయకులు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి.పశ్చిమ బెంగాల్ ప్రజలు మార్పు కోరుకున్నారని, మమతా బెనర్జీ అరాచక పాలన నుంచి బెంగాల్ రాష్ట్రానికి విముక్తి కలిగిందని, రాబోయే రోజులల్లో తెలంగాణ రాష్ట్రంలో కాషాయం జెండా ఎగురుడం ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి తెలిపారు. దేశంలోని మూడు రాష్ట్రాల్లో బీజేపీ స్పష్టమైన మెజారిటీ సాధించిందని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెంగాల్ లో బీజేపీ చరిత్ర సృష్టించిందన్నారు. మూడు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ ఊహించిన దానికంటే భారీ సీట్లు కైవసం చేసుకొని బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు అభివృద్ధిని, పారదర్శకతను, భద్రతను కోరుకుంటున్నారని మరోసారి నిరూపించారన్నారు. ప్రధానంగా బెంగాల్ ప్రజలు భయం, అవినీతి, అశాంతి పై తిరుగుబాటు చేశారని స్పష్టం చేశారు. మోడీ సారధ్యంలో ప్రజల విశ్వాసాన్ని బెంగాల్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. ఈ తీర్పుతో దేశ రాజకీయాలకు కొత్త దిశను చూపుతోందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోనూ మార్పు ఖాయమని స్పష్టం చేశారు. ప్రస్తుత ఫలితాలు చూస్తే ఇది కేవలం ఓటింగ్ కాదని.. ప్రజల ఆలోచన విధానం మారుతుందనడానికి సంకేతమన్నారు. ఇక కాంగ్రెస్ మూడు రాష్ట్రాల్లోనూ ఉనికి కోల్పోయిందని తెలిపారు. అస్సాంలో, పుదుచ్చేరిలో మరోసారి బీజేపీకి ప్రజలు పట్టం కట్టారన్నారు. అభివృద్ధి దిశగా ప్రభుత్వాన్ని నడిపిస్తుండటంతో మళ్లీ బీజేపీని ఆశీర్వదించిన ప్రజలకు అభినందనలు తెలిపిన డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి

తమిళనాడులో విజయ్ బంఫర్ విక్టరీ.. టీఆర్ఎస్అధినేత్రి కవితకు బిగ్ బూస్ట్, ఇక తగ్గేదేలే..

హైదరాబాద్తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో దళపతి విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కజగం' సృష్టిం చిన ప్రభంజనం ద్రావిడ రాజకీయాల ముఖ చిత్రాన్నే మార్చివేసింది. దశాబ్దాలుగా డీఎంకే, ఏఐఏడీఎంకేలు అధికారాన్ని పంచుకుంటుండ గా.. ఆ పార్టీలకు విజయ్ గట్టి షాక్ ఇచ్చారు. తాజా ట్రెండ్స్ ప్రకారం ఒంటరిగా వందకు పైగా స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతూ.. మ్యాజిక్ ఫిగర్ 118కి చేరువలో ఉంది. 2024 ఫిబ్రవరిలో పార్టీ స్థాపించిన కేవలం రెండేళ్ల వ్యవధిలోనే అధికార పీఠాన్ని కైవసం చేసుకో బోతుండటం ప్రస్తుత రాజకీయాల్లోనే ఒక అద్భుతం.అయితే.. ఈ 'విజయ్ విక్టరీ' ప్రభా వం ఇప్పుడు తెలంగాణపై ముఖ్యంగా కల్వ కుంట్ల కవిత స్థాపించిన కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సమితి' (ఠ=నా)పై స్పష్టంగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తన తండ్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీతో విభేదించిన కవిత తెలంగాణ రక్షణ సేన పేరుతో ఏప్రిల్ 25న కొత్త పార్టీని ప్రకటించారు. బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మను వదిలేసిందని.. జాతీయ రాజకీయాల మోజులో రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించిందని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. పాత పేరును (ఠ=నా) తిరిగి తెరపైకి తెస్తూ.. తెలంగాణ అస్థిత్వమే తన ఎజెండా అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె 'పాంచజన్యం' పేరుతో ఒక ప్రత్యేక మేనిఫెస్టోను విడుదల చేస్తూ.. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపే ప్రణాళికను ప్రకటించారు. 'అమ్మ'గా రాష్ట్రంలో పాలన అందిస్తానని చెప్పుకొచ్చారు.అయితే కవిత కొత్త పార్టీపై ప్రత్యర్థులు విమర్శలు గుప్పి స్తున్నారు. 'ఇలాంటి పార్టీలు ఎన్నో వస్తాయి, పోతాయి.. ఇప్పుడున్న రాజకీయ వాతావరణ ంలో కొత్త పార్టీలకు మనుగడ కష్టం' అని కాంగ్రెస్, బీజేపీ నేతలు కొట్టిపారేస్తున్నారు. దీనికి సమాధానంగా కవిత.. నాటి ఎన్టీఆర్ 9 నెలల్లోనే అధికారం సాధించిన ఉదాహరణను ప్రస్తావించగా.. విమర్శకులు 'అప్పటి కాలం వేరు.. ఇప్పటి కాలం వేరు' అని కౌంటర్ తమిళనాడులో విజయ్ సాధించిన విజయం కవితకు ఒక గొప్ప 'పొలిటికల్ బూస్ట్'గా మారింది. సోషల్ మీడియాలో ఇన్ఫ్లుయెన్స్ మాత్రమే ఉన్న సెలబ్రిటీలు రాజకీయాల్లో నెగ్గరన్న వాదనను విజయ్ పటాపంచలు చేశారు. కేవలం రెండేళ్లలో తమిళనాడు వంటి రాష్ట్రంలో ఒక కొత్త పార్టీని అధికారంలోకి తీసుకురావటం కవిత నేతృత్వంలోని టీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.విజయ్ సక్సెస్‌ను స్ఫూర్తిగా తీసుకొని కవిత తన కార్యాచరణను మరింత వేగవంతం చేస్తుందని ఆ పార్టీ నేతలు, రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణలో 2028లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా. ఈలోపు గ్రామ గ్రామాన 'పాంచజన్యం' ప్రణాళికను తీసుకెళ్లి ప్రజల నాడి పట్టుకుం టారని అంటున్నారు. తమిళనాడులో విజయ్ ఎలాగైతే రెండేళ్లలోనే అద్భుతం చేశారో.. తెలంగాణలో కవిత నేతృత్వంలో టీఆర్ఎస్ అదే రీతిలో అధికారం చేపడుతుందని తెలంగాణ రక్షణ సమితి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే తమిళనాడు రాజకీయాలు వేరని.. అక్కడి పరిస్థితులు వేరని.. విజయ్‌కు ఉన్న ఇమేజ్ వేరని.. అలాంటి తెలంగాణలో వర్కౌట్ అవుతుందా..? అంటే అవ్వకపోవచ్చునని మరికొందరు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

బోకెలు వద్దు మొక్కలే ముద్దు.. అంటున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.మధుకర్

మన మహాతి న్యూస్ భద్రాచలం

గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. మధుకర్ ప్రత్యేక ఆలోచనతో ముందుకు సాగుతున్నారు. బోకెలు ఇవ్వడం కంటే మొక్కలు అందించడం మంచిదనే సందేశంతో, మంత్రులకు, అధికారులను లేదా ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రతీసారి మొక్కలను అందించడం ఆయన ఆనవాయితీగా మార్చుకున్నారు.ప్రస్తుతం తన కార్యాలయంలో కూడా పచ్చదనం పెంచేందుకు విభిన్న రకాల మొక్కలను ఏర్పాటు చేసి ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించారు. ఈ చర్యపై ఇంజనీరింగ్ కార్యాలయ సిబ్బంది అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.ప్రకృతి పట్ల ప్రేమతో ముందుకు సాగుతున్న మధుకర్‌కు ప్రకృతి మాత ఆశీర్వాదాలు ఉండాలని పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆకాంక్షిస్తున్నారు.

జ్యువెలర్ షాప్ అటాక్.. క్షతగాత్రులకు కేటీఆర్ పరామర్శ

కరీంనగర్: జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీలో ఆదివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఐదుగురు దుండగుల ముఠా దోపిడీకి పాల్ప డటం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. దుండగుల ముఠా దోపిడీ చేసే క్రమంలో ప్రతిఘటించిన సిబ్బందిపై కాల్పులకు తెగబడి.. భారీ మొత్తంలో నగలను దోచుకెళ్లింది. ఈ ఘటనలో గాయపడ్డ వారు పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.కాగా పీఎంజే జ్యువెల్లరీలో దొంగల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. దాడికి సంబంధిం చిన విషయాలు అడిగిన తెలుసుకున్న కేటీఆర్.. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. కేటీఆర్ వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డితోపాటు పలువురు నేతలు హాజరయ్యారు.

పంతం నెగ్గించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ :కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ప్రభంజనం సృష్టిస్తోంది. మొత్తం 140 స్థానాలకు గానూ.. కాంగ్రెస్ కూటమి ఏకంగా 98 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతూ అధికారానికి అవస రమైన మేజిక్ ఫిగర్ 71ను సునాయాసంగా దాటేసింది. దశాబ్ద కాలంగా కేరళను ఏలుతున్న పినరయి విజయన్ నేతృత్వంలోని ూణఖీ కేవలం 40 స్థానాలకే పరిమితమై డీలా పడింది. కాగా, కేరళలో కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా పర్యటించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి .. పినరయి విజయన్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. తిరువనంతపురంలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మలయాళ మూవీలోని ఫేమస్ డైలాగ్‌ను వాడుతూ.. 'నీ పో మోనే విజయన్' (ఇక వెళ్లు విజయన్.. నీ సమయం ముగిసింది) అంటూ ఎద్దేవా చేశారు. పినరయి విజయన్ పొలిటికల్ ఎక్స్‌పైరీ డేట్ ముగిసిందని ఆయనను కేరళ ప్రజలు ఇంటికి పంపడం ఖాయమని రేవంత్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.'కేరళ ప్రజలు మార్పు కోరుకుంటు న్నారు. నీ మూటముల్లె సర్దుకుని ఇంటికి వెళ్లాల్సిన సమయం వచ్చింది' అని విజయన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యనించారు. తెలంగాణలో ఏ విధంగానైతే కేసీఆర్‌ను గద్దె దించామో.. కేరళలోనూ విజయన్ ఇంటికి పంపి కాంగ్రెస్‌ను గెలిపిస్తామని ఆయన సవాల్ చేశారు. రేవంత్ రెడ్డి చేసిన ఈ ఘాటు వ్యాఖ్యలకు కేరళ సీఎం పినరయి విజయన్ కూడా అదే స్థాయిలో స్పందించారు. కేరళ అభివృద్ధి సూచీలను, తెలంగాణ అభివృద్ధిని పోలుస్తూ రేవంత్ రెడ్డికి ట్విట్టర్ వేదికగా చురకలు అంటించారు. మూసీ ప్రక్షాళన, హైడ్రా కూల్చివేతలను పరోక్షంగా ప్రస్తావిస్తూ కౌంటర్ ఇచ్చారు. అయితే, రేవంత్ రెడ్డి మాత్రం వెనక్కి తగ్గకుండా.. 'విజయన్ ఓటు వేయడం అంటే మోదీకి ఓటు వేయడమే' అని ప్రజల్లోకి తీసుకెళ్లారు. విజయన్, బీజేపీ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆయన చేసిన ప్రచారం ఓటర్లపై బలమైన ప్రభావం చూపినట్లు ప్రస్తుత ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.ప్రస్తుత ఫలితాలను చూస్తే రేవంత్ రెడ్డి తన పంతాన్ని నెగ్గించుకున్నట్లు స్పష్టమవుతోందని వారు అభిప్రాయ పడుతున్నారు. రేవంత్ రెడ్డి పదునైన విమర్శలు, వ్యూహాలు, ఆకర్షణీయమైన ప్రసంగాలు విజయన్ హ్యాట్రిక్ ఆశలపై నీళ్లు చల్లాయని అంటున్నారు. విజయన్ సర్కార్‌పై ఉన్న అవినీతి ఆరోపణలు, నిరుద్యోగ సమస్యలను రేవంత్ తన ప్రసంగాల్లో ఎండగట్టడం యూడీఎఫ్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని దాని రిజల్టే ఇది అని చెబుతున్నారు. మొత్తంగా కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమైపోగా.. రేవంత్ రెడ్డి చెప్పినట్లే విజయన్‌ను ఇంటికి పంపించి, కేరళలో కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించడంలో కీలక పాత్ర పోషించారని విశ్లేషిస్తున్నారు. ఈ విజయం జాతీయ రాజకీయాల్లో రేవంత్ రెడ్డి స్థాయిని మరింత పెంచడమే కాకుండా.. రాబోయే రోజుల్లో ఆయన దక్షిణాదిలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని శక్తిగా మారబోతున్నారని సూచిస్తోందని జోశ్యం చెబుతున్నారు.

ఏసీబీ వలలో మరో అవినీతి తిమింగలం - రూ.లక్ష లంచం తీసుకుంటూ చిక్కిన జూనియర్ అసిస్టెంట్

హైదరాబాద్ రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు వ రుస దాడులు నిర్వహిస్తున్నప్ప టికీ కొన్ని శాఖల్లో అధికారులు, సిబ్బంది తీరు మాత్రం మారడం లేదు. డబ్బులిస్తేనే పనవుతుం దని, ఫైళ్లు కదు లుతాయని మధ్యవర్తులతో చెప్పిస్తున్నారు. అడిగినంత సమర్పించుకుంటేనే పని జరు గుతుందని వసూళ్ల దందా సాగిస్తున్నారు. తాజా గా బోరబండలో లంచం తీసుకుంటూ ఓ అధి కారిణి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. రోజుల వ్యవధిలోనే పలువురు అధికా రులు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబ డటం కలకలం రేపుతోంది.రూ.లక్ష లంచం తీసుకు ంటూ ఏసీబీకి చిక్కి : బోరబండ జీహెచ్ ఎంసీ ఆఫీసులో ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) తనిఖీలు నిర్వహించింది. జూనియర్? అసిస్టెంట్ శ్రీలత రూ.లక్ష లంచం తీసుకుం టుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ మాజీద్? అలీ ఖాన్ ఆధ్వర్యంలో సోదాలు కొనసాగుతున్నాం ు. హౌస్ కన్‌స్ట్రక్షన్ కోసం వెంకటేశ అనే వ్యక్తి నుంచి రూ.5 లక్షలు డిమాం డ్ చేసిందని, ఓ సూపర్ మార్కెట్ వద్ద జూనియర్ అసిస్టెంట్ లంచం తీసు కుంటుండగా రెడ్ ్యాండెడ్‌గా పట్టు కున్నామని అధికారులు వివరించారు. తమకు గత నెల 24వ తేదీన వెంకటేశ్ నుంచి ఫిర్యాదు అందిందని తెలిపారు.వరంగల సబ్ రిజిస్ట్రాం కార్యాలయంలో సోదాలు : ఇటీవల కాలంలో పలు ప్రభుత్వ కార్యాల యాలపై ఏపీబీ వరుస దాడులు నిర్వహిస్తూ లంచావతారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. ఇటీవలే వరంగల్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్?, సహా సబ్-రిజిస్ట్రార్ నివాసాల్లో నిర్వహించిన ఏసీబీ తనిఖీల్లో భారీగా అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఆకస్మిక తనిఖీలను నిర్వహించిన అవినీతి నిరోధక శాఖ అధికారులు లెక్కల్లో చూపని భారీ నగదును స్వాధీనం చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్, అధికారుల ఇళ్లలో భారీ మొత్తంలో పసిడి, వెండి ఆభరణాలను గుర్తిం చారు. ఇటీవల కార్యాలయంపై వచ్చిన అవినీతి ఆరోపణలపై గురువారం వరం గల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు చేపట్టిన అధికారులు 20 మంది అనధికార ఏజెంట్లు, డాక్యుమెంట్ రైటర్లు ఉన్నట్లు గుర్తించారు.

రామన్నపేటలో ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ ఆందోళన

యాదాద్రి భువనగిరి : ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ ఆందోళన చేపట్టిందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో చిట్యాల -- భువనగిరి రహదారిపై ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నాకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి రహదారిపై వడ్లు పోసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి రైతులు పంటలు పండిస్తే ప్రభుత్వ అసమర్థతో పంటలు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో పంటలు వర్షాలకు తడిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మద్దతు తెలిపారు.

సర్‌లో పొరపాట్లు జరిగితే తీవ్రంగా పరిగణిస్తాం

సికింద్రాబాద్, మే 4 : ఓటరు జాబితా సవరణ కోసం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని, పొరపాట్లు జరిగితే తీవ్రంగా పరిగణిస్తామని ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై సోమవారం సీతాఫల్‌మండిలోని క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అధికారు లతో పద్మారావుగౌడ్ సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ. ప్రజల్లో అపోహలను తొలగించా లని, అర్హులందరి పేర్లను ఓటర్‌ల జాబితాలో చేర్చాలని అధికారులను కోరారు.బీఎల్ఓలకు కల్పించాల్సిన సదుపాయాలను, చెల్లించాల్సిన బకాయిలపై ఉన్నతాధికారులకు నివేధించాలని సూచించారు. ఓటర్ల సందేహాలను ఎప్పటికప్పు డు తీర్చుతూ అవగాహన కల్పించాలన్నారు. జాబితాలో ఖచ్చితత్వం ఉండాలని, పేర్లలో లోపాలను సవరించడంలో ఓటర్‌లు ఇబ్బం దులు ఎదుర్కొకుండా తగిన చర్యలు తీసుకో వాలని అధికారులకు సూచించారు.ఎట్టి పరిస్థి తిలో అర్హులైన వారి పేర్లు గల్లంతు కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమా వేశంలో తార్నాక సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుధీర్‌సింగ్, అధికారులు సాయిబాబా, మల్లికార్జున్, బీఎల్ఓలు, మాజీ కార్పొరేటర్‌లు హేమ, సునీత, ప్రసన్నలక్ష్మి, శైలజ, నేతలు అలకుంట హరి, ప్రకాష్, కృష్ణలతో పాటు ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

హైదరాబాద్ :సరదాగా ప్రారంభమైన ప్రయాణాలు ఒక్కసారి గా విషాదాంతమవు తున్న ఘటనలు ఇటీవల అధికమవుతున్నాయి. ముఖ్యంగా హైవేలపై నిర్లక్ష్యంగా నిలిపే లారీలు, భారీ వాహనాలు మృత్యుశకటాలుగా మారుతున్నాయి. తాజాగా రెండు కుటుంబాల పుణ్యక్షేత్ర యాత్ర దుర్ఘట నతో ముగియడం ఈ సమస్య తీవ్రతను తెలియ ుజేస్తోంది. హైదరాబాద్ శివారులో ఓఆర్ఆర్ ఎగ్జిట్‌పై నిలిపి ఉంచిన లారీని ఢీకొని ఆరుగురు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఇలాంటి ప్రమాదాలు ఒక్కసారిగా జరగవు. వాటి వెనుక నిర్లక్ష్యం, అలసట, నియమాల ఉల్లంఘన వంటి అనేక కారణాలు దాగి ఉంటాయని పలువురు అంటున్నారు.హైవేలపై నిలిపే వాహనాల ప్రమాదం : దేశవ్యాప్తంగా వేల కిలోమీటర్లు ప్రయాణించే సరకు రవాణా చేసే డ్రైవర్ల అలసట కారణంగా హైవేల పక్కనే ఆగిపోతుంటాయి. దాబాల వద్ద లేదా రోడ్డు మార్జిన్‌లలో వాహనాలను నిలిపేయడం సర్వసాధారణం. కానీ ఇవే ఇతర వాహనదా రులకు ప్రమాదకరంగా మారుతున్నాయి. ముఖ్యంగా రాత్రివేళల్లో సరైన లైట్లు, హెచ్చరిక సూచనలు లేకపోవడంతో వెనుక నుంచి వచ్చే వాహనాలు ఢీకొనే ప్రమాదం అధికంగా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో వేగం ఎక్కువగా ఉండటం వల్ల డ్రైవర్‌కు స్పందించే సమయం కూడా దొరకదు.ప్రమాదాల ప్రధాన కారణం వేగమేనా? : వాహనాన్ని అదుపు చేయలేనంత వేగం ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతోంది. పోలీసు శాఖ గణాంకాల ప్రకారం సుమారు 90 శాతం ప్రమాదాలు నిబంధనల ఉల్లంఘన, ఏమరుపాటు వల్లే జరుగుతున్నాయి. వేగ నియంత్రణ లేకపోవడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగం, అలసటతో వాహనం నడపడం వంటి అంశాలు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. వేగం తగ్గిస్తే చాలా ప్రమాదాలను నివారించవచ్చు అనే విషయాన్ని చాలామంది విస్మరిస్తున్నారు.వేసవిలో అధిక ప్రమాదాలు : వేసవికాలంలో రోడ్డు ప్రమాదాలు పెరగడం వెనుక కూడా ప్రత్యేక కారణాలున్నాయి. అధిక ఉష్ణోగ్రతల వల్ల డ్రైవర్లు త్వరగా అలసిపోతారు. దీర్ఘ ప్రయాణాల్లో దృష్టి కేంద్రీకరణ తగ్గిపోతుంది. రాత్రివేళల్లో కూడా అలసట ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీంతో రోడ్డు పక్కన నిలిచిన వాహనాలను గమనించకుండా ఢీకొనే ప్రమాదం పెరుగుతుంది. అలాగే వేసవిలో టైర్లు వేడెక్కి బ్లాస్ట్ కావడం కూడా ప్రమాదాలకు దారితీస్తుంది.పునరావృతమవుతున్న దుర్ఘటనలు : ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉందో తెలియజేస్తున్నా యి. ఇందల్‌వాయి మండలం దేవీ తండా వద్ద జాతీయ రహదారిపై నిలిచిన లారీని కారు ఢీకొనడంతో ఒకరు మృతిచెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. బోర్డులు తప్పనిసరిగా ఉపయోగించాలి. అలసటగా అనిపిస్తే సురక్షిత స్థలంలోనే ఆగాలి. అలాగే వేగ పరిమితులను కచ్చితంగా పాటించాలి.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com